# SBS నియమావళి గురించి

SBS, స్వతంత్ర జాతీయ పబ్లిక్ టెలివిజన్, రేడియో మరియు డిజిటల్ మీడియా సేవలను, SBS చార్టర్‌లో పేర్కొన్న విధంగా ఆస్ట్రేలియన్ కమ్యూనిటీకి బాధ్యతాయుతమైన సేవలను అందించే సంస్థ. SBS కు ఆస్ట్రేలియన్ ప్రభుత్వం మరియు వాణిజ్య ప్రకటనల ద్వారా నిధులు సమకూరుతాయి.



SBS లో వైవిధ్యమైన ఆస్ట్రేలియా కథలు, స్థానిక మరియు అంతర్జాతీయ వార్తలు, కరెంట్ అఫైర్స్, క్రీడలు, అంతర్జాతీయ నాటకాలు, డాక్యుమెంటరీలు, ఆహార, ఆరోగ్య మరియు సినిమా సంబంధిత రేడియో కార్యక్రమాలను 60 కంటే ఎక్కువ భాషల్లో SBS వారు అందిస్తున్నారు. జాతీయ Indigenous టెలివిజన్ (NITV), indigenous ప్రజల పద్ధతులకు అనుగుణంగా వారిని దృష్టిలో పెట్టుకుని నడుపుతున్న ప్రత్యేక ఛానల్.

SBS యొక్క నియమావళి ద్వారా, రేడియో ప్రసారాలు కమ్యూనిటీ (Community) అంచనాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. అన్ని SBS ప్రసారాలు నియమాలను మరియు ప్రమాణాలను పాటించబడి ఉంటుంది. మీరు ఏ మాధ్యమాన్ని ఉపయోగించిన అంటే టెలివిజన్, రేడియో, ఆన్ లైన్ తో పాటు సామాజిక మాధ్యమాలకు కూడా ఇది వర్తిస్తుంది.

## ప్రవర్తనా నియమావళి ఎలాంటి ముఖ్యమైన విషయాలను అందిస్తుందంటే ....

### నమ్మకము

**మేము నమ్మకమైన మరియు అనుగుణమైన విషయాలు ఎలా అందిస్తామంటే**

- మేము మా ప్రసారాలు గురించి స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటాము.
- మా వార్తలు మరియు కరెంట్ అఫైర్స్ కంటెంట్ ఖచ్చితమైన, సమతుల్యమైన, నిష్పాక్షికమైన మరియు ప్రజా ప్రయోజనాల కోసం ఉంటుంది.
- మేము సమగ్రమైన అభిప్రాయాలు మరియు అన్ని కోణాల నుండి ఆలోచనలను పరిగణిస్తాం - మా ప్రసారాలు వినూత్నంగా, విమర్శాత్మకంగా, సాహసోపేతంగా, మరియు ప్రేరేపించేలా ఉంటాయి.

### పారదర్శకత

**ప్రసారాల ఎంపికలో మేము ఏ విధంగా సహాయం చేస్తామంటే**

- మీరు మరియు మీ సంరక్షణలో ఉన్న చిన్నారులకు మరియు యువతి యువకులకు సరైన ప్రసారాలను, మేము ఇచ్చే సమాచారాన్ని బట్టి మీకు తగ్గట్టుగా ఎంచుకోవచ్చు.
- మేము ప్రకటనలను, ప్రసారాలకు భిన్నంగా ఉండేలా చూస్తాము. కొన్ని రకాల ప్రకటనలు నియమాలకు అనుగుణంగా నిర్ధారిస్తాం.
- మేము ప్రేక్షకుల మనోభావాలను పరిగణలోకి తీసుకుకొని, వారికి ఇబ్బంది కలిగించే ప్రసారాలను చూపించే ముందు సున్నితత్వాన్ని బట్టి, తగిన విధంగా హెచ్చరించి, సంపాదకీయ సంబంధితంగా ఉంటేనే చుపిస్తాము.

### గౌరవం

**మేము గౌరవాన్నిఎలా పాటిస్తాం మరియు ఎలా ప్రోత్సహిస్తామంటే**

- వివక్ష మరియు పక్షపాతాన్ని ప్రోత్సహించే న్యాయ విరుద్ధమైన వర్గీకరణ ఉన్న ప్రసారాలను సంధర్భాన్ని బట్టి పరిగణలోకి తీసుకుంటూ మేము నివారిస్తున్నాం.
- ఇంగ్లిష్ కాకుండా ఇతర భాషల్లో ప్రసారాలను అందించడమే కాకుండా విస్తృత స్థాయిలో అభిప్రాయాలను వ్యక్తం చేసేలా ప్రోత్సహిస్తున్నాం.
- దేశీయ సమస్య ల ప్రదర్శన చేస్తున్నపుడు మేం సున్నితంగా వ్యవహరిస్తున్నాం; అబోరిజనల్, టోర్రెస్ స్ట్రెయిట్ ఐలాండ్ ప్రజల సాంస్కృతిక ప్రొటోకాల్స్ కూడా పాటిస్తున్నాం.
- మేము మా బాధ్యతలను నిర్వహిస్తూ, ప్రజల గోప్యతను కూడా గౌరవిస్తున్నాం.

### బాధ్యత

**మేము బాధ్యతాయుతంగా ఎలా వ్యవహరిస్తున్నామంటే**

- మా ప్రసారాల మరియు సేవల పై మీ అభిప్రాయాలను తెలియజేయడానికి వివిధ మార్గాలు ఉన్నాయి.
- మేము ఫిర్యాదుల ను స్వతంత్ర ప్రక్రియ ద్వారా దర్యాప్తు చేస్తాము. SBS నియమావళి ప్రకారం, వారి అంబుడ్స్మన్ ద్వారా దర్యాప్తు చేయబడతాయి.




SBS

**మరింత తెలుసుకోవడానికి**

sbs.com.au/aboutus/sbs-code-of-practice